మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మాదక ద్రవ్యాల నియంత్రణ

ప్రతి పౌరుడు బాధ్యత

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి

ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కలిగించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపిరెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహిళా,శిశు సంక్షేమ శాఖ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,పోలీస్‌శాఖలు స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 ర్యాలీని స్టేడియం గ్రౌండ్‌వద్ద ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి డి.జానకిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కలిగించాలన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్స్ వినియోగం అరికట్టేందుకు పోలీస్, జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలన్నారు. కేవలం అంతర్జాతీయ మాదకద్రవ్యదుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం రోజున మాత్రమే కాకుండా అనునిత్యం మాదకద్రవ్యాల వినియోగం పై నిఘా ఉంచి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీస్ శాఖకు తెలపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు – మిగతా4లో..

బాధితులెవ్వరు కూడా

ఆందోళన చెందవద్దు

- ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తాం..
- చారకొండ మండలం సిరిసనగండ్ల గుట్ట ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త: చారకొండ మండల పరిధిలో ఇటీవలకాలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భూముల్లో నిర్మించుకున్న ఇండ్లను కోర్టు ఉత్తర్వుల ద్వారా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు పోలీసులు కలిసి 33 ఇండ్లను ఖాళీ చేయించి కూల్చి వేశారు. కూల్చివేతలో ఇండ్లు కోల్పోయిన బాధితులను గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు కోల్పోయిన బాధితులకు చారకొండ మండలం పరిధిలో శివారులో ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. బాధితులెవ్వరు కూడా ఆందోళన చెందవద్దని, కొంతమంది ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి అనవసరమైనటువంటి ఆందోళన చెందవద్దన్నారు. ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని, వారందరికి త్వరలోనే ప్రభుత్వ స్థలంలో ఇందిరమైన్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు – మిగతా4లో..

యువత మత్తుకు

బానిసలు అవ్వద్దు

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త : యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి దానికి బానిసలు అవ్వదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సిగరెట్, మత్తు పదార్థాలు కానీ ఒక్కసారి తాగి చూద్దాం ఎలా ఉంటుందో అని ప్రయత్నం చేస్తారని అదే ఒక అలవాటుగా మారి మత్తుకు బానిసగా మారి తన జీవితంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేసినవారవుతారని హెచ్చరించారు.వనపర్తి యువత చాలా మంచివారని ఇప్పటి వరకు ఎంతో మంది యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకుంటున్నారన్నారు. ఇకముందు కూడా యువత ఎట్టి పరిస్థితుల్లో నూ మాదక ద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు లేదా రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల – మిగతా4లో..

మినీ ట్యాంక్ బండ్ పై మరిన్ని సౌకర్యాలు : కలెక్టర్

వనపర్తి, జూన్ 26 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలు ఆహ్లాదం పొం దేందుకు మరిన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను సంద ర్శించారు. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం నడకతో పాటు కుటుంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు మినీ ట్యాంక్ బండ్ వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులను చాలా ఆలస్యంగా పూర్తి చేస్తున్నారని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ డిఈకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.

మినీ ట్యాంక్ బండ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

తెగిన రోప్‌వేలు..

జూరాల డ్యాం రోప్‌లు

- ఎనిమిది రోప్‌లకు నాలుగు మాత్రమే రిప్లేస్..
- ప్రమాదంలో జూరాల డ్యాం
- భయాందోళనలో లోతట్టు ప్రాంతాల ప్రజలు..
- ఇబ్బందేమీ లేదు : జూరాల ఎస్ఈ రహెమాన్

డ్యాంను పరిశీలిస్తున్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యేలు

మహబూబ్‌గర్ బ్యూరో, జూన్ 26, ప్రభాతవార్త: జూరాల డ్యాం వద్ద అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ఏటా డ్యాం సెక్యురిటీ తనిఖీ చేసి మరమ్మతులు గుర్తించి వరద రాకముందే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సగం..సగం..పనులు చేసి ప్రమాదానికి తలుపులు తెరిచినంత పని చేస్తున్నారు. ఎనిమిది రోప్‌ల వద్ద మరమ్మతులు అవసరమని గుర్తించినా ముందస్తుగా పనులు పూర్తి చేయకుండా వరద రావడం వల్ల పనులు పూర్తి చేయడం లేదని, ఇబ్బందేమీ లేదని చెబుతూ సమస్యను కప్పిపుచ్చు ప్రయత్నం చేస్తున్నారు. ఊహించని రీతిలో వరద వస్తే అన్ని గేట్లు తెరవాల్సి వస్తే మరమ్మతు పూర్తి చేయని నాలుగు గేట్ల పరిస్థితి ఏందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకు వరద పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భద్రతా ప్రశ్నార్థకంగానే..?

ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతున్నది. జల ప్రవాహం జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పోటెత్తడంతో.. జలాశయం నిండుకుండలా మారింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి అనుబంధంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాలకు అనూహ్యమైన స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం గరిష్ట నీటిమట్టానికి చేరువ కావడంతో, ఇంజనీర్లు వెంటనే అప్రమత్తమై నీటి మట్టాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా.. ప్రాజెక్టుకు ఉన్న మొత్తం గేట్లలో 12 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు, శ్రీశైలం జలాశయం వైపు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టు గేట్లను పైకి లేపుతున్న సమయంలో.. 9వ నెంబర్ గేటుకు సంబంధించిన బలమైన ఉక్కు మోకులు ఒక్కసారిగా తెగిపోయాయి.ఈ పరిణామంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు, 12వ, 16వ నెంబర్ గేట్లు కూడా అత్యంత బలహీనంగా, ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది. దీంతో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలకు, ఆయకట్టు గ్రామాలకు పాకిపోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు రోప్ తెగిపోవడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా వరదల సీజన్‌కు ముందు గేట్లకు గ్రీసింగ్ చేయడం, గేట్ రోప్ వే బలాన్ని పరీక్షించడం, అవసరమైతే మార్చడం వంటి పనులు చేపట్టాలి. కానీ, అధికారుల నిరక్ష్యల్ల కారణంగానే ఈరోజు ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపిస్తున్నారు. కీలకమైన గేట్లు పనిచేయకపోతే ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ గేటు పూర్తిగా పనిచేయకపోయినా లేదా అదుపు తప్పినా, నీటి విడుదల అస్తవ్యస్తంగా మారి దిగువ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకునే ప్రమాదం ఉంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టాలని, ప్రాజెక్టు భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

మాజీ మంత్రుల సందర్శన

జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెంరాంమోహన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గద్వాల ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడు, నాయకులతో కలిసి జూరాల డ్యాంను సందర్శించారు. తెగిన జూరాల ప్రాజెక్టు 9వ గేట్ రోప్ ను పరిశీలించారు. గతంలో కూడా రోప్‌లు తెగాయని, దాని వల్ల ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టుపై అలసత్వం వహిస్తున్న ప్రాజెక్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జూరాల ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎలాంటి ప్రమాదం లేదు : జూరాల ఎస్ఈ రహెమాన్

జూరాల రోప్ వద్ద ప్రమాదం జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. మేము ప్రతి ఏడాది ఎక్కడ మర్మతులు అవసరమో గుర్తించి మరమ్మతు చేపడుతాం. అందులో భాగంగానే ఎనిమిది గేట్ల వద్ద రోప్‌లు డ్యామేజీ అయ్యాయని ఎస్టిమేట్ వేశాం. టెండర్లను సైతం పిలిచాం. కొంత ఆలస్యం కావడం వల్ల ఏజెన్సీ నిర్లక్ష్యం వల్ల మే మొదటి వారంలో పనులు ప్రారంభించాం. నాలుగు గేట్ల పనులు పూర్తి చేశాం. మరో నాలుగు గేట్ల పనులు ప్రారంభించేలోగా వరద ముందస్తుగా వచ్చింది. వరద తగ్గుముఖం పడితే మిగా గేట్ల రోప్‌వేలు కూడా మారుస్తాం.మొత్తం జూరాలలోని 62గేట్లలో 50 గేట్ల ద్వారా 15లక్షల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తాం. వరద వచ్చి లోతట్లు మునిగిపోతాయనడం అవాస్తవం.

తిరుమల రావు, ఐశ్వర్యలే ప్రధాన సూత్రధారులు

- వీడిన తేజేశ్వర్ హత్య కేసు మిస్టరీ
- వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ శ్రీనివాస రావు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాస రావు (ఇన్‌సెట్లో)

స్వాధీనం చేసుకున్న కొడవళ్లు, డబ్బులు

గద్వాల టౌన్, జూన్ 26, ప్రభాతవార్త: సర్వేయర్ తేజేశ్వర్‌ను హత్య చేసిన హంతకులు గద్వాల జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ప్రధానంగా తిరుమల రావు, ఐశ్వర్యలే సూత్రధాతులాని పోలీసులు నిర్ధారించారు.మొత్తం 8మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.హత్యకు ఉపయోగించిన వేట కొడవళ్ళు, కారులతో పాటు రూ.లక్షా 20వేల నగదును, 10సెల్ ఫోన్లను, జీపీఎస్ పరికరాన్నీ స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్యలో ప్రధాన పాత్ర వహించిన నగేష్ కు జీవిత కాల సుపారీని ఆఫర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. గద్వాలపట్టణం,గంటవీధికి చెందిన తేజేశ్వర్ కర్నూలు పట్టణానికి చెందిన ఐశ్వర్యలకు గత మే నెల 18న వివాహం జరిగింది. పెళ్ళైన తర్వాత నెల జూన్17న ఐశ్వర్య, ప్రియుడు తిరుమల రావు, సుపారీ గ్యాంగ్ కలిసి తేజేశ్వర్‌ను హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యలో జరిగిన సంచలన విషయాలపై గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు గురువారం వెల్లడించారు. పెళ్లి జరిగిన అతి కొద్ది రోజుల్లోనే ఐశ్వర్య తన భర్త అయిన తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు పక్కగా ప్లాన్ చేసారని తెలిపారు. తేజేశ్వర్ సర్వేయర్‌గా విధులు నిర్వహించడంతో అతనిని సుపారీ గ్యాంగ్ ఒక స్నేహితుడిగా తేజేశ్వర్‌ను మచ్చిక చేసుకుని, నమ్మించి తీసుకెళ్లి హత్య చేసినట్లు తెలిపారు. పెళ్లి జరిగాక తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు4 సార్లు ప్రయత్నించారని, 5వ సారి ప్రయత్నంలో తేజేశ్వర్ హత్య చేయబడ్డారని తెలిపారు. రాబోయే ఆషాఢమాసంలోపు హత్య చేయాలని, హత్య జరిగిన, జరగకున్న ఐశ్వర్య, తిరుమల రావులు దేశం విడిచి లడక్ లేదా అండమాన్‌కు వెళ్లని ప్లాన్ వేసుకున్న ట్లు ఎస్పీ తెలిపారు.తమ అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య, ఉంచుకున్న ప్రియుడు కలిసి భర్తను సుపారీ గ్యాంగ్‌తో మర్డర్ చేయించినట్లు పోలీసులు నిర్ధారించారు. తేజేశ్వర్ తమ్ముడు తేజవర్ధన్ ఈనెల 18న గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేశారని, 17న ఉదయం తన తమ్ముడు గంట తేజేశ్వర్ (32) రోజు మాదిరిగా డ్యూటీకి వెళ్తున్నాను అని చెప్పిఇంటి నుండి బయలుదేరి సాయంత్రం అయిన ఇంటికి రాకపోవడంతో గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదుపై కేసు నమోదు చసి ఎస్సై కళ్యాణ్ కుమార్ సిసి కామెరాల ఆధారంగా తెలిసిన వ్యక్తులు సర్వేయర్ తేజేశ్వర్‌ను ఒక కారులో తీసుకెళ్ళినట్లు గుర్తించి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకరాగా ఈ కేసును వెంటనే చేదించాలని డి.ఎస్పీ వై.మొగిలయ్యను,టంగుటూరి శ్రీను గద్వాల్ సి.ఐను ఆదేశించగా వారు గద్వాల్ పట్టణ ఎస్సై, రూరల్ఎస్సై,గట్టు,ఎస్సైలను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా తిరుమలరావ్ అప్పటికే పెళ్ళి చేసుకుని కెనరాబ్యాంక్‌కు అనుబంధంగా – మిగతా4లో..

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

ఇందిరమ్మ ఇండ్ల పేరిట లంచాలు అడిగితే తాటతీస్తా

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చిన్నచింతకుంట,జూన్ 26 ప్రభాతవార్త :ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుపై మంజూరు చేస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్నామన్నారు .మహిళా సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించమన్నారు.మహిళలు సుభిక్షంగా ఉంటే కుటుంబంతోపాటు రాష్ట్రం అన్నిరంగాలలో ముందుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేద మహిళలకు అందిస్తున్నామన్నారు.ఇందిరమ్మ ఇల్లు రాలేదని దిగులు చెందవద్దని రెండో విడతలో అర్హులైన వారికి మంజూరు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఎవరైనా లంచాలు అడుగుతే నా దృష్టికి తీసుకురావాలని వారి తాటతీస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఏ ఒక్క గ్రామాల్లోనైనా నిర్మించారా అంటూ సభకు వచ్చిన వారిని అడిగారు.ఈ ప్రజా ప్రభుత్వం గ్రామాల్లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ – మిగతా4లో..

గతి తప్పిన పీఎం విశ్వకర్మ యోజన

అధికారుల పొంతనలేని సమాధానం..

ట్రైనింగ్ లేకుండా ట్రైనింగ్

డబ్బులు మాయం చేసినట్లు వినికిడి

జిల్లా ట్రైనింగ్ సెంటర్ లేక పాలమూరుకు పిలుపు

పీఎం విశ్వకర్మ పథకం పై మాట్లాడుతున్న విశ్వకర్మలు

నారాయణపేట ప్రతినిధి, జూన్ 26 ప్రభాత వార్త: జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా వివిధ చేతి వృత్తులకు చెందిన వారు జిల్లాలో దాదాపు 15 వందల నుండి 2 వేల దాకా దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. పీఎం విశ్వకర్మ యోజన స్కీం దరఖాస్తు చేసుకున్న తర్వాత లబ్దిదారులకు ఆరు రోజుల నుండి 15 రోజుల వరకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది . కానీ పథకం అమలు 2 సం,రాలకు దగ్గరవుతున్న ఇంతవరకు జిల్లా కేంద్రంలో శిక్షణ కోసం ట్రైన్ సెంటర్ ఏర్పాటు చేయలేకపోవడం విడ్డూరం , కొన్ని చేతి వృత్తులకు ట్రైనింగ్ ఇవ్వకున్న ఇచ్చినట్లు ట్రైనింగ్ సైట్లో నుండి తొలగించినట్లు తెలుస్తుంది. దరఖాస్తుదారులు, ఎంతో కష్టపడి పీఎం విశ్వకర్మ యోజన కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా అందుకు కొందరు సీఎస్సీ సెంటర్‌లు వెయ్యి నుండి పదిహేను వందలు వసూలు చేసినట్లు తెలుస్తుంది. లబ్దిదారులకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు పోస్ట్ ద్వారా చేతికి అంది నెలలు గడుస్తున్న వాటిని ఏం చేయాలో తెలియక అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేకపోవడం లబ్దిదారులకు అర్థం కానీ పరిస్థితి లో దరఖాస్తు దారులు శతమాతమోతున్నారు. జిల్లాలో పీఎం విశ్వకర్మకు సంబంధించిన సరియైన అధికారులు అవగహన లేక దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులు ఒకరిపై ఒకరు మాకు సంబంధం లేదంటూ ఎలాంటి సమాచారం కావాలన్నా రాష్ట్ర కార్యాలయం కేంద్ర కార్యాలయం నుండే సమాచారం అందుతుంది మొత్తం ఆన్లైన్ ప్రసెస్ ఆంటూ చేతులు దులుపుకుంటున్నారని అంటున్నారు . పీఎం విశ్వకర్మ యోజన లో ప్రతి రోజూ ప్రస్తుతం చేస్తున్న వృత్తి తాపీ మేస్త్రి గా దరఖాస్తు చేసుకోగా మహిళలు కుట్టు మిషన్ పని కోసం దరఖాస్తు చేసుకుంటే తాపీ మేస్త్రి కుట్టు మిషన్ కూడుతున్న వారి దరఖాస్తుల పరిశీలనలో పక్కకు పెట్టినట్లు చెబుతున్నారు . కొంత మంది చేతి వృత్తుల దరఖాస్తు దారులకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి శిక్షణ కోసం రావాలని చెప్పడంతో నారాయణపేట నుండి మహబూబ్ నగర్ కి దాదాపు 60 కిలోమీటర్ల ప్రయాణం ప్రతిరోజు చేయాలంటే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . మరో వైపు శిక్షణ పొందిన తరువాత బ్యాంక్ అధికారులు లబ్ధి దారులను గ్యారెంటీ సిబిల్ ల పేర్లతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వీలైనంత త్వరగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని చాలామంది దరఖాస్తుదారులు కోరారు . గత కొన్ని నెలల క్రితం మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా దరఖాస్తుదారులతో అన్ని బ్యాంక్ మేనేజర్ సంబధిత అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి పథకం అమలుపై అరతీసిన ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం ఫోటోలకు పరిమితమైందన్నారు.

పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం వింతగా మారింది...

విశ్వకర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పథకం పేరు విశ్వకర్మ అని పెట్టీ అన్ని కులవృత్తులను కలిపి అసలు విశ్వకర్మలకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మా కులాన్ని – మిగతా4లో..

12గేట్ల ద్వారా దిగువకు..

- జూరాలకు కొనసాగుతున్న వరద
- 1,03,307 క్యూసెక్కుల అవుట్ ఫ్లో

జూరాల డ్యాం నుంచి గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

మహబూబ్‌గర్ బ్యూరో, జూన్ 26, ప్రభాతవార్త: ప్రియదర్శిని జూరాల డ్యామ్‌కు వరద క్రమంగా పెరుగుతున్నది. ఎగువ ప్రాంతం కర్ణాటక నుంచి వరద పోటెతడంతో జూరాల నిండుకుండలా మారింది. దీంతో 12గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. గురువారం జూరాలకు 98,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు కాగా 12 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 7.389 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 27,461 క్యూసెక్కులు స్పిల్ వే ద్వారా 73,998 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్టుకు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 550, క్యూసెక్కులు, కుడి కాలువకు 290 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,03,307 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త: గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పిఎం ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 25 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్ తెలిపారు. ఈ సదస్సులలో భాగంగా గురువారము హన్వాడ మండలంలోని అమ్మాపూర్ గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గొని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ దర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి లేని వారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఎల్డిఎం కాల్వభాస్కర్, హన్వాడ తహశీల్దార్ వి. క్రిస్టానాయక్,ఎంపీడీవో యశోధ, పంచాయతీ కార్యదర్శి రాధ, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనార్ధన్

ఉపాధ్యాయురాలిని అభినందించిన ఎంఈఓ

దామరగిద్ద, జూన్ 26 ప్రభాతవార్త : దామరగిద్ద మండల పరిధిలోని మొగల్మడక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు అరుణ తాను బోధిస్తున్న పాఠశాలలోనే తన కుమారుడైన దాదాపూర్ శ్రీహాన్ రెడ్డి తండ్రి దాదాపూర్ విష్ణువర్ధన్ రెడ్డిని ప్రభుత్వ పాఠశాల 1వ తరగతిలో జాయిన్ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని మంచి నాణ్యతతో కూడిన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలందరు నమ్మకం పెంచుకోవాలని, మీ పిల్లలందరినీ కూడా చేర్పించండని నాణ్యతతో కూడిన విద్యను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అరుణ టీచర్ మాట్లాడుతూ ఎంఈఓ కృష్ణారెడ్డి కూడా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందించడానికి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మండలంలోని ఉపాధ్యాయులందరిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణారెడ్డి అరుణ అభినందిస్తూ ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులకు మార్గదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్, పంచాయతీ సెక్రటరీ రాఘవ, కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఉపాధ్యాయురాలికి అభినందనలు తెలిపారు.

విద్యార్థినిని స్కూల్లో చేరుస్తున్న ఉపాధ్యాయురాలు

మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి

ఎన్‌సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్

మక్తల్ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా బాలుర పాఠశాల విదిది యూనిట్ ఆధ్వర్యంలో మక్తల్ కేంద్రంలో 2రీ రన్ నిర్వహించడం జరిగింది.తదుపరి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజం నేడు ఎదురుకుంటున్న సమస్యలలో ఒకటి మత్తు పదార్థాలా వినియోగం. డ్రగ్స్ రూపంలో, గంజాయ్ రూపంలో, కొక్కెయిన్ రూపంలో ప్రధానంగా యువతను ఆకర్శించి వారి జీవితాలను చిన్నాభిన్నాం చేస్తున్నాయాన్నారు.సమాజం లో జరుగుతున్న అనేక దుష్చర్యలకు ఈ మత్తు పదార్థాలు కారణమాతున్నాయి.అలాంటి ఈ మత్తు పదార్థాలు పట్టణాల నుండి పల్లెలకు కూడా విస్తరించాయి.దీనికి అడ్డుకట్ట వేయకపోతే ఇది రాబోయే రోజుల్లో సమాజ ఆస్తిత్వానికే ప్రమాదకరం అని లక్ష్మణ్ అన్నారు. ఎవరో వస్తారులే అన్న ధోరణిని వదిలిపెట్టి ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా,మత్తు పదార్తాల నివారణ కోసం అలాగే నిర్మూలన కోసం నడుము బిగించాలని లక్ష్మణ్ పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వంద శాతం సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ

దామరగిద్ద, జూన్ 26 ప్రభాతవార్త : జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా మండలంలోని రైతులకు వంద శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణి. దామరగిద్ద మండల కేంద్రంలోని రైతువేదికలో కంది విత్తనాలు పి. ఆర్.జి 176 ఎల్ఆర్‌జి 52, ఎల్ఆర్‌జి 105 రకాల కంది విత్తన మినీ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఆహార ఉత్పాదకతను పెంచడం పంటల దిగుబడి మెరుగుపరచడం ఆహార భద్రతను సాధించటం ముఖ్య లక్ష్యంగా ఈపథకాన్ని అమలుచేయడం జరుగుతుంది. మండలానికి చెందిన పలు గ్రామాల రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మండల వ్యవసాయ అధికారి మనుచందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కనికి రెడ్డి, శ్రీనివాస్, నీలిమాణిక్యప్ప ,శరణ్ నాయక్ ఏఈవోలు అజయ్, జ్యోతి, నరేష్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కంది విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

బాలానగర్, జోన్ 26 ప్రభాతవార్త : బాలానగర్ మండల పరిధిలోని బిల్డింగ్ తండా గ్రామ పంచాయతీలో ఎంజిఎఆర్ఈజిఎస్ నిధుల కింద మంజూరైన రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పంచాయతీ భవనం ఒక కేంద్ర బిందువుగా ఉంటుందని, గ్రామపంచాయతీ భవనం గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాలను తీర్చే దిశగా గ్రామపంచాయతీ కార్యాలయం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం గ్రామస్థాయిలో మౌలిక వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమేనని, ఇప్పటికే ఎన్నో గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించామన్నారు. బిల్డింగ్ తండా గ్రామపంచాయతీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సేవలోకి తీసుకురావాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఆది రమణారెడ్డి, తిరుపతి, కెఎస్ఆర్ వెంకట్ రెడ్డి, దత్తాత్రేయ, వెంకట్రాం నాయక్, రాఘవేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కొండేరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ

ఇటిక్యాల, జూన్ 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో 4 రోజులుగా ఇప్పటికే 15 ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతురాజు సోమనాద్రి తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా వారం రోజుల్లోగా పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోతురాజు సోమనాద్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటేష్ యాదవ్, బీచుపల్లి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మత్తుతో జీవితాలు చిత్తు... యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, జూన్ 26 ప్రభాతవార్త: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం దేవరకద్ర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుండి బాయ్స్ హై స్కూల్ వరకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం అనే అంశంపై విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పోలీస్ అధికారులు వివిధ విభాగాల అధికారులతో కలిసి, పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జీవితంలో ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుపై దృష్టి పెట్టి లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని జీవితంలో పైకి రావాలని కోరారు. ఒక్కరోజు ర్యాలీ నిర్వహించి, మర్చిపోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీస్ విభాగం కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. డ్రగ్స్ మానసిక శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని తెలిపారు. మాధకద్రవ్యాల వినియోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా, నాశనం చేస్తుందని, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. అనంతరం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే, అధికారులు, విద్యార్థులు, నాయకులు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తాసిల్దార్ కృష్ణయ్య ఐసిడిఎస్ సిడిపిఓ వెంకట కమల దేవి, సూపర్వైజర్ గీత, ఎక్సైజ్ సీఐ కవితా రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై సుష్మ, పోలీస్ సిఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై నాగన్న, ఎంతఓ బలరాం, నాయకులు ఆది హనుమంత్ రెడ్డి, నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి , ఫారుక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, రాంపందు, ఇన్నాయత్ అలీ,ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కుష్బూ, గోపాల్ ,కోన రాజశేఖర్, చంద్రమౌళి, రాజు గౌడ్, పూర్ణిత, జాఫర్, ముచ్చింతల వెంకటేశ్వర రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ లక్ష్మికాంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, గోపన్ పల్లి సురేందర్ రెడ్డి, రాంబాబు, బుచ్చన్న, గుడిబండ అమరేశ్వర్ రెడ్డి, ముఖ్య నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, పోలీస్ అధికారులు

నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలి: రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి, జూన్ 26 ప్రభాతవార్త : నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తిని నకిలీ విత్తన రహిత జిల్లాగా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్లలోకి అమ్మకానికి వచ్చిన అన్ని రకాల విత్తనాలను నిరోధించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాల తయారీదారులు, విక్రేతలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని, ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపితే వారిపైనా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తన విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, నిషేధిత విత్తనాల నిల్వ, సరఫరా కేంద్రాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, నకిలీ విత్తనాల కేసులతో సంబంధం ఉన్న పాత నేరస్థులను తహసిల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కు వినతి పత్రం అందజేస్తున్న రాచాల

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించిన రాజ్ కుమార్ రెడ్డి

ధన్వాడ, జూన్ 26 ప్రభాతవార్త : ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరా భ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరా జ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై విద్యార్థినీ విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు తల్లిదండ్రులకు విద్యార్థినీ విద్యార్థులు పాదపూజ చేశారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు శాలువలతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి

సమస్యలను ఏకరువు పెట్టిన పాఠశాల నిర్వాహకులు...

పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డికి విన్నవించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను లిఖితపూర్వకంగా రాసి ఇస్తే వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయురాళ్లు శ్వేత,రోజా,అధికసంఖ్యలో గ్రామానికి చెందిన పెద్దలు,యువకులు,విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి,రాఘవేందర్‌గౌడ్,నర్సింహానాయుడు, అశోక్, ఎం.సంతోష్, కృష్ణ యాదవ్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

వనపర్తి క్రైమ్,జూన్ 26 ప్రభాతవార్త : మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లాన్యాయసేవ అధికారసంస్థ జిల్లాకార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. గురువారం పెద్దమందడి మండలంలోని గిరిజనుల సంక్షేమ వసతిగృహంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్‌ను నిర్మూలించడంలో భాగంగా విద్యార్థులతో కూడిన ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోమని డ్రగ్స్ ను నిర్మూలించడంలో బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన డ్రగ్స్ వ్యతిరేక లఘు చిత్రాలను విద్యార్థుల తో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ పై వ్యతిరేకతను తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్స్ ఉత్తరయ్య, కృష్ణయ్య, సైకాలజిస్ట్ పుష్పలత, ఎంఈఓ విష్ణు, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, జల్వాని, గాయత్రి, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రజిని

అసైన్డ్ భూమి కబ్జా కలెక్టర్‌కు ఫిర్యాదు

బాలానగర్, జూన్ 26 ప్రభాతవార్త : బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారి సమీపంలోని రికా వ్యాలీ వెంచర్‌లో కొంత అసైన్డ్ భూమి ఆక్రమించి వెంచర్ చేశారని బుధవారం కలెక్టర్ కు రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోస్గి వెంకటయ్య ఫిర్యాదు చేశారు. సర్వే నెం. 102లో 2ఎకరాలు, సర్వే నెం.105లో 0.20 గుంటల అసైన్డ్ భూమి కబ్జా చేశారని ఫిర్యాదుదారుడు తెలిపారు. బహిరంగ మార్కెట్లో ఎకరం రూ. 4 కోట్ల విలువ ఉందని అక్రమంగా ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసిన వెంచర్ యజమాని పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

వత్తు గుండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

దామరగిద్ద, జూన్ 26 ప్రభాతవార్త : దామరగిద్ద మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో నిరుపేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ పంచాయతీ సెక్రటరీ హన్మంతునాయక్ భూమిపూ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తమలే ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ నర్సింలు ముదిరాజ్, రఘు రెడ్డి,మ్యాకలి హన్మంతు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

నారాయణపేట టౌన్, జూన్ 26 ప్రభాతవార్త : నారాయణపేట పట్టణం 6 వ వార్డులోనీ మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దదారులకు గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సభ్యులు ఎండీ సలీమ్ పార్టీ వార్డు అధ్యక్షులు సిరిగిరి వెంకటేష్, బోయ శరణప్ప లు పాల్గొని ముగ్గు వేయించి భూమి పూజ చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణం పనులు చేపట్టుకుంటే ప్రభుత్వం నుండి రావలసిన బిల్లులు విడతలవారీగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, సిరిగిరి శ్యాం, గోపాల్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చెరువు తూము మరమ్మతులు చేయాలని ఈఈకి రైతుల వినతి

ఈఈకి వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

మక్తల్ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త: మక్తల్ పెద్ద చెరువు అనుకొని ఉన్న రైతులందరు కలిసి తూము మరమ్మతులు చేయాలని ఆయకట్టు కింద ఉన్న రైతులు ఈ కి వినతి పత్రం సమర్పించారు.వానాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నారు వేసుకోవడానికి సరైన సమయం ఆసన్నమైందనీ త ద్వారా తూములు రిపేర్ చేయించి నీరు వృధా పోకుండా రైతుల నాట్ల వేసుకోవడానికి నీరు ఉపయోగపడే విధంగా సహకరించాలని ఇరిగేషన్ ఈఈకి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మక్తల్ పెద్దచెరువు ఆయకట్టురైతులు,మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రవికుమార్, రామ్‌రెడ్డి, అనిల్, అంజి, చింతల్ రామ్,అనంత ప్రసాద్ పాల్గొన్నారు.

మారకద్రవ్యాల మత్తులో జగత్తు.. జీవితం చిత్తు

లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 26 ప్రభాతవార్త : మాదకద్రవ్యాల మత్తులో జగత్తు జీవితం చిత్తు అవుతుందని లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు నారాయపేట జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవంని సీనియర్ సివిల్ జడ్జీ వింధ్య నాయక్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ సాయి మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తులో జగత్తు.. జీవితం చిత్తు అవుతుంది అన్నారు. నేడు అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవం మారక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను యువతకు వివరించారు. యుక్త వయస్సులో ఉన్నప్పుడే కొందరు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తుంటారు. కొత్త ప్రయోగాలతో ప్రమాదాలు తెచ్చుకుంటున్నారు. ఎక్కువగా ఇలాంటి సమయంలోనే మత్తు పదార్థాలకు అలవాటు పడుతుంటారు. ఆడ మగా తేడా లేదు అమ్మాయిలు కూడా మత్తుకు బానిసలవుతున్నారు అన్నారు. ఒక్కసారి అలవాటు పడితే మత్తు ముంచేస్తుందన్నారు దీని బారిన యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయన్నారు.

తల్లిదండ్రులుపట్టించుకోకపోడం, ఉద్యోగ సమస్య వంటివి యువత మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. చిన్న వయసులోనే పిల్లలు మత్తుకు అలవాటు పడుతున్నారు. ఇంట్లో గొడవలు, పెంపకంలో లోపాలు, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికి అలవాటు ఉండటం పిల్లల్ని మత్తుపదార్థాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఒకసారి బానిసైతే చాలు దుష్ప్రభావాలు ఉంటాయి. వివిధ ప్రైవేట్ పాఠశాలలు, స్

పిడిఎస్ రైస్ పట్టివేత

ఉట్కూరు, జూన్ 26 ప్రభాతవార్త : ఉట్కూరు మండలం పరిధిలోని పెద్ద జట్రం గ్రామానికి చెందిన వీ. రాజు తండ్రి బోజప్ప అనే వ్యక్తి తన ఇంట్లో చుట్టుపక్కల ఇండ్ల నుండి తక్కువ ధరకు పిడిఎస్ రైస్ సేకరించి తన ఇంట్లో నిల్వ ఉంచినందున టాస్క్ఫోర్స్, ఉట్కూరు పోలీసులు దాడులు నిర్వహించి అతని ఇంట్లో (20 బ్యాగులు) 7 క్వింటాళ్ల 30 కిలోల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి డిటి. కాలప్ప పంచనామా అనంతరం రాజు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఉట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పిడిఎస్ రైస్ అమ్మిన, నిల్వ ఉంచిన రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

పేదల సొంతింటి కల నెరవేర్చందుకే ఇందిరమ్మ ఇల్లు

దేవరకద్ర, జూన్ 26 ప్రభాతవార్త: నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చందుకే ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, కిషన్ రావు ఆధ్వర్యంలో మోలానాబి, అమీర్జాని, ఇండ్లకు మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ గతంలో ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే, ప్రస్తుతం 10 సంవత్సరాల తర్వాత కూడా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇండ్లు రావడం చాలా సంతోషకరమని అన్నారు. పేద ప్రజలసొంతింటి కల నెరవేరుస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కురువ కొండన్న, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు సూరక్క కురుమూర్తి, రాజమూరు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో జెర్సీ ఆవు మృతి

గండీడ్, జూన్ 26, ప్రభాతవార్త; విద్యుత్ షాక్ తో జెర్సీ ఆవు మృతి చెందిన సంఘటన గండీడ్ మండలం రంగారెడ్డిపల్లి గ్రామ శివారులో జరిగింది. ఆవు యజమాని యజమాని మేకల నాగయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ వ్యవసాయ పొలంలో ఉన్న పశువుల పాకలో రోజు వారీగా సాయంత్రం ఆవును కట్టేసి ఇంటికి వెళ్లిపోయానని, రోజువారీగా ఉదయం పోలానికి వచ్చి చూడగా కావు కనిపించకపోవడంతో అటు ఇటు వెతకగా దగ్గరలోనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి ఆవు మృతి చెందిందని బాధితుడు తెలిపారు. సుమారు 70 వేల రూపాయల నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

హనుమకొండ స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన మొగల్మడక విద్యార్థిని

దామరగిద్ద, జూన్ 26 ప్రభాతవార్త : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 11న హనుమకొండలో నిర్వహించిన రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపిక లో భాగంగా జడ్‌పిహెచ్‌ఎస్ మొగల్మాడక పాఠశాలకు చెందిన ఎం. అశ్విని అథ్లెటిక్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ఎస్. కృష్ణారెడ్డి ఎంపికైన విద్యార్థిని అశ్విని, పీడీ బీరప్పను శాలువా కప్పి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల పట్ల కూడా శ్రద్ధ వహించి ఆడాలని తద్వారా శారీరకంగా దృఢంగా అవుతారు. మనస్సు,ఆలోచన మెరుగవుతుంది అని నేషనల్ లెవెల్ లో పాల్గొన్నట్లైతే ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్‌వర్తిస్తుందని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని జిహెచ్ఎం,ఎంఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత

మక్తల్ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త: మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 02 అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి మక్తల్ శివారులో రెండు టిప్పర్‌లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా డ్రైవరు వీరేష్ మక్తల్, టిప్పర్ ఓనర్ ఆంజనేయులు సత్యారం గ్రామం. హనుమంతు, వల్లంపల్లి గ్రామం, ఉట్కూర్ మండలం. అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్ల డ్రైవర్లు ఓనర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనాఅక్రమంగా ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటమని ఎస్ఐ హెచ్చరించారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో01 అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ మక్తల్ నుండి మహబూబ్‌నగర్ వెళుతుంటే మరికల్ సబ్ స్టేషన్ దగ్గర టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా డ్రైవర్ పేరు వర్ల రమేష్, ఓనర్ మహేందర్ గౌడ్ లు అని అక్రమంగా ఇసుక తరలిస్తున్న డ్రైవర్ వర్ల రమేష్, ఓనర్ మహేందర్ గౌడ్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాముతెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

పాటల పల్లకిలో పాలమూరు పోస్టర్ విడుదల

బిజినేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త: పాటల పల్లకిలో పాలమూరు పోస్టరును గురువారం బిజినేపల్లి అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులు ఆవిష్కరించారు. అంబేద్కర్ కళాభవన్ లో ఈనెల 29న కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో 12 గంటలపాటు ఆటపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ యావత్తు కళారూపాలను ఈ కార్యక్రమంలో కళ్ళకు కట్టినట్టుగా ఆటపాటలతో ప్రజలకు తెలియజేయునట్లు గాయకుడు విజయ్‌కాంత్ తెలిపారు.ఈ కార్యక్ర మానికి రాష్ట్రమంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని రంగాల కళాకారులు ఈ కార్యక్రమంలో హాజరై తమ కళా ప్రతిభను చాటనున్నట్లు వివరించారు. పోస్టర్ విడుదలకార్యక్రమంలో కవిగాయకులు జయప్రకాశ్, కోడుపర్తి విజయ్ కాంత్, డబ్బు లక్ష్మణ్, కాశీదాస్,కళాకారులుఉదయ్‌కుమార్,నరేందర్,జహంగీర్,శ్రీశైలం, శ్రావణ్‌కుమారులు, పాల్గొన్నారు.

అన్ని ప్రైవేటు స్కూల్ బస్సులను తనిఖీ చేయాలి

వనపర్తి, జూన్ 26 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల బస్సులకు సంబంధించి ఫిట్‌నెస్ తనిఖీలు సక్రమంగా నిర్వహించాలని హేమావర్ధన్ నాయుడు వనపర్తి జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస కు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు డిటిఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ స్టూడెంట్ అసోసియేషన్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు హేమవర్ధన్ నాయుడు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఎలాంటి ఫిట్‌నెస్‌లు రవాణా శాఖ సంబంధిత ధృవపత్రాలు లేకుండా యదేచ్చగా తిరుగుతున్నాయి. ఈ వాహనాలు సరైన ఫిట్‌నెస్ లేకున్నా రోడ్లపై తిరుగుతున్నాయని అదేవిధంగా కాలం చెల్లిన బస్సులునడుపుతున్నారని వారిదృష్టికి తీసుకెళ్లారు. సరైన నైపుణ్యం లేని డ్రైవర్లు వాహనాలు నడుపుతున్నారని నైపుణ్యం లేని డ్రైవర్లు బస్సులు నడపడం వల్ల విద్యార్థుల జీవితాలకు హాని కలిగిస్తున్నారని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన ర్యాలీ

శ్రీరంగాపూర్, జూన్26 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిందని ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గంలో నడిపిస్తున్న మాదకద్రవ్యాలు వాడకం ప్రమాదకరమైనదని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకుంటారని లేకపోతే జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడతాయని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు,రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొనడం జరిగింది.

మదకద్రవ్యాలతో నేటి యువతరం జీవితాలు నాశనం

కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో జేపీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నిషేధ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం చట్ట రీత్యా నేరమని, వాడిని వారికి జైలు శిక్షలు పడుతుందని విద్యార్థులకు సూచించారు.యువత చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలు, మద్యానికి బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అలాకాకుండా చదువుపై ద్యాస పెట్టి ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత మత్తుపదార్థాలకు దూరం ఉంటాము అని ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ సీఐని కళాశాల అధ్యాపకులు శాలువాతో సన్మానించి మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐ వివేక్, సేవా బృందం ఆధ్యక్షుడు శివ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, సేవా బృందం సభ్యులు హర్షిత్, లక్ష్మినరసింహ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

మద్దకల్, జూన్ 26, ప్రభాతవార్త; మద్దకల్ మండలం లోని ఎరువుల,పురుగుమందులు మరియు విత్తనాల దుకాణాలని ఏడిఏ సంగీత లక్ష్మి గారు మరియు మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్ గారు తనికి చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ గారు మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటలో ఉంచాలని ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని ఆదేశించారు. అదేవిధంగా ఎరువులు ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటారు అని సూచించారు.

డ్రగ్స్ మహమ్మారి నుండి దేశాన్ని కాపాడుకుందాం

◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్, జూన్26 ప్రభాతవార్త : డ్రగ్స్ మహమ్మారి నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఆయన వనపర్తి విజెఎంఎస్ ఆవాజ్ 90.4 ఎఫ్ఎం కమ్యూనిటీ రేడియోలో తమ సందేశాన్ని అందజేశారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా మినిస్ట్రి ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ రేడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన కార్యక్రమం నషా ముక్త్ భారత్ అభియాన్ ఈ కార్యక్రమాన్ని రేడియో సమన్వయకర్త ఏకే ఖమర్ రహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశం ప్రస్తుతం వివిధ జనాభా వర్గాలలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగంతో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది ఈ క్లిష్టమైన సమస్యకు ప్రతిస్పందనగా రేడియో విజెఎంఎస: ఆవాజ్ వనపర్తి 90.4ఎఫ్ఎం సమగ్ర అవగాహన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. మా ప్రాథమిక లక్ష్యం తెలంగాణ

డ్రగ్స్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరణ చేస్తున్న జిల్లా ఎస్పీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పురుషులు మహిళలు కార్మిక వర్గం అన్ని ఇతర సమాజ సభ్యులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క తీవ్రమైన హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం సున్నితత్వం కల్పించడం.మినిస్ట్రి ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ రేడియో ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వారానికి రెండు రోజులు ప్రసారం చేయవలసిందిగా ఆదేశాలు, శ్రోతలు వినడమే కాకుండా మాట్లాడేవారు మా రేడియో స్టేషన్ నందు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, సుధారాణి, ఏహెచ్‌టియు ఎస్సై అంజద్, రేడియో సమన్వయకర్త, ఏకే ఖమర్ రహమాన్,సామాజిక కార్యకర్త కోళ్ల వెంకటేష్, కళాకారుడు, దప్పుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లు తెల్చాకే ఎన్నికలకు వెళ్ళాలి

బిసిలను మోసం చేస్తే సహించేది లేదు : బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ

నారాయణపేట టౌన్, జూన్ 26 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చాకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయ కుండా బిసిలను మోసం చేస్తున్నదని అన్నారు. వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కుల ను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16 (4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామాజిక వర్గాలకు తగిన ప్రాతిని ధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే (జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవ చ్చునని అన్నారు. రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలాయి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమలు పరచవచ్చున్నారు. అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయన్నారు.73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ఆర్టికల్ 243 (ఓ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పాటు నియోజకవర్గాల రిజర్వేష న్లు వాటికి సంబంధించిన వివాదాలను న్యాయస్థానా లలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అది ఇష్టం లేకనే కుంటి సాకులు చెబుతూ ఢిల్లీ మీదికి నెట్టి డ్రామాలాడుతుందన్నారు.కేవలం బిజెపిని బదునాం చేయాలని రిజర్వేషన్లు అమలు చేసేందుకు వీలున్నా అమలు చేయకుండా బిసిలను మోసం చేస్తున్నదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే బిసిలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

బనకచర్లపై బిఆర్ఎస్ అనవసర రాద్ధాంతం

■ నీరు పల్లం ఎరుగు.. నిజం దేవుడెరుగు

■ టీడీపీ పొలిట్ బ్యూరో బక్కని నర్సింహులు

మానవపాడు, జూన్ 26 ప్రభాతవార్త: బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ పార్టీ అనవసరమైన రాద్ధాంతాలు చేయడం సమంజసం కాదని తెలంగాణ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు.గురువారం అలంపూర్‌లో ఆయన విలేకరు సమావేశం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీరు పల్లం ఎరుగు.. నిజం దేవుడెరుగు అన్న చందంగా నీరు తగ్గు ఉన్న వైపుకే ప్రవహిస్తుందన్నారు. గోదావరి జలాలు వృధాగా సముద్రంలోకి వెళ్లకుండా వాటిని ఉపయోగించుకోవాలని అందుకు తాను పెద్దన్న పాత్ర పోషిస్తానని రాయలసీమను రతనాల సీమగా మార్చుతాని నాడు కెసిఆర్ ప్రగల్భాలు పలికి నేడు బనకచర్ల ప్రాజెక్టుపై అల్లుడు హరీష్ రావుతో మాట్లాడించడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పత్రికాముఖంగా బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని తెలపడం సమంజసం కాదన్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రాష్ట్రాలు బాగుపడాలని ఈ విషయంపై అవసరమైతే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలిసి కేంద్ర ప్రభుత్వంతో

సమావేశంలో మాట్లాడుతున్న బక్కని నరసింహులు

చర్చించి సముద్రంలోకి వృధాగా పోయే నీటిని ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకుందామని తెలిపినట్లు చెప్పారు.దీనిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ పోటీ పడి మరీ అపోహలు సృష్టిస్తుందని మండిపడ్డారు.నాడు నేడు ప్రజాస్వామ్యం, చట్ట ప్రకారమే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారన్నారు.కాబట్టి చట్ట ప్రకారం ప్రకారం పోరాటాలు అవసరం లేదన్నారు.రాబోయే ఎన్నికల కోసం ప్రజల్లో ప్రాంతీయ విభేదాలు సృష్టించి రెచ్చగొట్టడం మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆంజనేయులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి : ప్రాథమిక వైద్యాధికారిణి డా. స్వప్న

ఉప్పునుంతల, జూన్26 ప్రభాతవార్త: విద్యార్థినీలు వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి ణి డాక్టర్ స్వప్న విద్యార్థినీలకు పలు సూచనలు, సలహాలు అందించారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థినీ లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. సందర్భంగా వైద్య అధికారిణి డా. స్వప్న మాట్లాడుతూ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించి వంట ఏజెన్సీ మహిళకు వంట పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. వర్షాకాలం ప్రారంభ దశలో దోమల బెడద లేకుండా చూసుకోవాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పాటించాలని,ఎటువంటి అవాంతరాలకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని వంట ఏజెన్సీ మహిళలకు సూచనలు అందించారు. ఈ సందర్శన కార్యక్రమంలో వైద్యాధికారిణి డా. స్వప్నతో పాటు సూపర్‌వైజర్ ప్రభావతి, ఎంపిహెచ్ఓ మధు నాయక్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన ఎం దేవి, వీణా, పాఠశాల సిబ్బంది,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉప్పునుంతల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వంట సామాగ్రిని పరిశీలిస్తున్న వైద్య అధికారిని డా. స్వప్న

వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బిజినేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని డివిజినల్ వ్యవసాయ సహాయ సంచాలకులు పూర్ణచంద్ర రెడ్డి సూచించారు. మంగనూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను వివరాలను పరిశీలించారు. రైతు బీమా పథకాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రైతుకు వివరించాలని ఎడి సూచించారు. వాతావరణం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంట పొలాల్లో చేపట్టాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలన్నారు. ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాల్లో కొనుగోలు చేసిన రైతన్నలు కచ్చితంగా రసీదులు పొందేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏవో నీతికి సూచించారు. ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాల అమ్మకాలు కొనసాగితే సమాచారం అందించాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మందులు ఎరువుల దుకాణాలను ఏడి పరిశీలించారు. ఆయన వెంట ఏవో నీతి రెడ్డి, ఏఈఓ క్రాంతి కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

పిల్లల భవిష్యత్తు కోసం మాదకద్రవ్య నిర్మూలన అత్యవసరం

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్,జూన్ 26 ప్రభాతవార్త : అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధక సదస్సుకు ఆహ్వానించిన సిఐ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఖమ్మం మరియు ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి ఇక్కడకు దిగుమతి అవుతుండటం చాలా విచారకరం. చిన్న వయసులోనే పలు పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడితమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చల విడిగా జరిగాయని, ఈ సమస్య పైకఠిన చర్యలు తీసుకో వలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదకద్రవ్యాల విక్రయాలు ఎక్కడా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారని, సినిమాల్లో కూడా డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు శక్తివంతమైన ప్రచారాలు జరుగుతు న్నాయని పేర్కొన్నారు.మాదకద్రవ్య నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పనిచేయాలి అని ఆయన ఆకాంక్షించారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకై ప్రమాణం చేస్తున్న దృశ్యం

పాలెం ప్రిన్సిపాల్‌కు ఉత్తమ అవార్డు

బిజినేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త: పాలెం ఎస్‌వి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్ గౌడ్ స్టేట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ యోగితా రానా చేతుల మీదుగా బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ 10 జూనియర్ కళాశాలల్లో ఎక్కువ అడ్మిషన్లు, తక్కువ డ్రాప్ అవుట్ కావడంతో ఈ అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు.బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు స్వీకరించిన సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వి మదన్మోహన్ రెడ్డి సీనియర్ అజ్ఞాపకులు ఎండి గౌస్ , నర్సింలు వినోద్ పద్మజ జానయ్య విష్ణు ప్రవీణ్ నాన్ టీచింగ్ స్టాఫ్ రామ్మోహన్ యుడిసి విజయలక్ష్మి జూనియర్ అసిస్టెం

పిల్లలు ఏబీసీలు, 1,2,3లు చెప్పండి

- విద్యార్థులతో ముచ్చటించి, మధ్యాహ్నం భోజనాన్ని పరీక్షించి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు
- గండీడ్ మండలం సల్కార్‌పేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్.పి.హైస్కూల్, పూర్వ ప్రాథమిక పాఠశాల (అంగన్‌వాడీ)లను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

గండీడ్, జూన్26 ప్రభాతవార్త: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామంలో పర్యటించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, జడ్.పి.ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో 1,2,3 వ తరగతి గదులలో విద్యార్థుల బోధన పరిశీలించారు. 3వ తరగతిలో గణిత కూడికలు గురించి బోధన చేస్తుండగా విద్యార్థుల వద్దకు వెళ్లి గణిత కూడికలు పరిశీలించారు. ఒకటవ తరగతికి వెళ్ళి ఇంగ్లీష్‌లో ఎ,బి,సి,డి ఇంగ్లీష్ అక్షర మాల చదివించారు. ఇంగ్లీష్, తెలుగు అక్షరమాల,గణిత ప్రాథమిక భావనలు, రోజూ కొత్త పదాలు నేర్పించాలని, బాగా చదివించాలని, వెనుకబడిన విద్యార్తులపై బాగా శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులను రెగ్యులర్‌గా హాజరయ్యేలా చూడాలని అన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రానివ్వద్దని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అంగన్‌వాడిని తనిఖీ చేశారు.అంగన్‌వాడిలోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేసింది పప్పుచారులాగా పలుచగా ఈరోజు గుడ్డు పెట్టారా ఎందుకు పెట్టలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలకు, గర్భిణీ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అందచేయాలని,వారి పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్‌వాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తర్వాత జడ్‌పి ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. వెజిటేబుల్ కర్రీ పలుచగా నీళ్ళలాగా ఉండడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం మెనూప్రకారం అందించాలని అన్నారు. తర్వాత స్టోర్ రూమ్‌లో బియ్యం,ఆహార పదార్థాలు పరిశీ లించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

హత్య కేసును ఛేదించిన పోలీసులకు రివార్డ్‌లు

గద్వాల టౌన్, జూన్ 26, ప్రభాతవార్త: రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తేజేశ్వర్ హత్య కేసులో ప్రతిభ చూపిన పోలీసులకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు క్యాష్ రివార్డ్ లు అందజేశారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీనివాస్, గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, రూరల్ ఎస్సై శ్రీకాంత్, ధరూర్ ఎస్సై కొండా శ్రీహరి, మల్దకల్ ఎస్సై నందికర్, గట్టు ఎస్సై మల్లేష్, ఐటి సెల్ ఎస్సై సుకూర్, పి.ఎస్సైలు స్వాతి, తేజేశ్వెని, సిబ్బంది చంద్రయ్య పిసి8221, రాజు యాదవ్ పిసి3111, రామకృష్ణ,పిసి2204, కిరణ్ కుమార్,పిసి383,వీరేశ్ పిసి2553 రవి కుమార్ పీసీ1030, కార్తీక్ పిసి3125లను గురువారం జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్‌తో ప్రత్యేకంగా అభినందించారు.

జూరాల ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేసిన అధికారులు

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్

గద్వాల టౌన్, జూన్ 26, ప్రభాతవార్త: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెంరాంమోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గద్వాల ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడులు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు గేట్ల రోప్‌లు కొన్ని డ్యామేజి అయ్యాయని ఒకటి పూర్తిగా తెగిపోయిందని వార్తలు రాస్తే, తెలుసుకోకుండా వార్తలు రాస్తారు అని చిందులు వేస్తున్న ప్రాజెక్టు అధికారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. క్రమక్రమంగా జూరాల ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుతోంది అని నిపుణులు చెబుతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. డ్యామ్‌పైన భారీ వాహనాలు తిరగడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదనీ, మరోవైపు ప్రాజెక్టు గోడలపై రావి వృక్షాలు మొలకెత్తిన ప్రాజెక్టు అధికారులకు పట్టడమ్ లేదని ఆరోపించారు.వార్తలు ఊరికే రాస్తారు అంటున్న అధికారులు చాలా సార్లు కాల్స్ చేసిన కనీసం రిప్లై ఇచ్చిన పాపానా పోలేదన్నారు. గురువారం ఉమ్మడి జిల్లా మాజీ మంత్రులు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెగిన జూరాల ప్రాజెక్టు 9వ గేట్ రోప్‌ను పరిశీలించారు. రోప్‌లు గతంలో తెగాయనీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. అధికారులు జురాల ప్రాజెక్టుపై అలసత్వం వహిస్తున్నారని, ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాల ప్రజలు కోరుతున్నట్లూ వారు తెలిపారు.

మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుడు బాధ్యత

మొదటి పేజీ తరువాయి భాగం..

నాశనం చేసుకోవద్దని సూచించారు. కీళ్ళపొలిస్, ఎక్సైజ్ యంత్రాంగం వివిధ శాఖలు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. కలశాలల్లో మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదకద్ర వ్యాల వినియోగం,రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100,1908తో ఫ్రీ నంబర్‌కు సమాచారం అందుంచాలని కోరారు. స్టేడియం గ్రౌండ్ వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా జడ్జి, కలెక్టర్,ఎస్‌పిలు తిలకించారు. స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ చౌరస్తావద్ద డ్రగ్స్ నియంత్ర ణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈర్యాలీలో విద్యార్థులు, యువత,అధికారులు,ఉద్యోగులు,సీనియర్ సిటిజన్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఇందిర,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డిపిఆర్ఓ శ్రీనివాస్,ఎల్.డి.ఎం.భాస్కర్,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నటరాజ్, సీనియర్ సిటిజన్ పొరం నుండి నాగభూషణం,జగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసలు అవ్వద్దు

మొదటి పేజీ తరువాయి భాగం..

మన శరీరం అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు అవుతామని, ఆసపత్రితో పాటు జైలు పాలవుతామన్నారు.మాదకద్రవ్యాలు వాడినా లేదా ఎవరివద్దనైనా కనిపించిన చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం మాదకద్రవ్యాలను వాడమని, ఎక్కడైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇస్తామని యువత చేత ప్రమాణం చేయించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ ర్యాలీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు డిఎస్పి వెంకటేశ్వరరావు జిల్లాసంక్షేమ అధికారి సుధారాణి, యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, డిఈఓ అబ్దుల్‌ఘని, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్‌పై ప్రతి ఒక్కరూ సైనికుల్లా ముందుండాలి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జెపిఎన్‌సిఈ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాల వల్ల జరిగే హానికర ప్రభావాలను వివరించారు. "మాదక ద్రవ్యాల బానిసత్వం వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజపరంగా ఎన్నో విధాల నాశనం చేస్తుందని, యువత దీనికి దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సైనికుల్లా ముందు ఉండాలి" అని తెలిపారు. ఈ సందర్భంగా పిపిటి ప్రజెంటేషన్ ద్వారా మాదకద్రవ్యాల ప్రభావం పై వివరాలు అందజేసి, బలైపోయిన జీవితాలపై వీడియోల ద్వారా శోచనీయ స్థితిని ప్రదర్శించారు. అనంతరం ఎస్పీ ఐ యామ్ ఆన్ ఆంటీ డ్రగ్ సోల్జర్ అంటూ సెల్ఫీ తీసుకుని, యువతను మాదకద్రవ్యాలపై పోరాటానికి ప్రేరేపించారు. అంతేకాక, పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కను నాటారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రవికుమార్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖాధికారి శ్రీమతి జెరీనా, డీఎస్పీ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్, రూరల్ సీఐ గాంధీ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు సుమారు 400 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

మహబూబ్‌నగర్ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నిరసన తెలుపుతున్న మహిళా కాంగ్రెస్ సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్26 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తోందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం.సునీతారావు విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత ఆధ్వర్యంలో గురువారం జై బాపు, జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా తెలంగాణ చౌరస్తా వరకు చేరుకొని సిలిండర్లను ప్రదర్శించి ధర్నా చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు మాట్లాడుతూ మహిళల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సామాన్యుడి నడ్డివిరిచే విధంగా రూ.50లు సిలిండర్ ధర పెంచారని ఆరోపించారు. చీరలు, చిన్నారులు ఉపయోగించే పెన్సిళ్ళు, పాలపై కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధిస్తున్నదని ఆరోపించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి పట్టం కట్టాలని కోరారు. పేదలకు అందు బాబులో ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలువసంత, జిల్లా ఇంఛార్జిలు సుకన్య, వెంకట సుబ్బమ్మ, అరుణ, జిల్లాలోని పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ బలోపేతం చేయాలి.. అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ విభాగం ఎంతో పటిష్టంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసే దిశగా పనిచేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర,జిల్లా అధ్యక్షురాలు తదితరులు మోనప్ప గుట్టలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం భోజనం చేశారు.

అవకాశం ఇవ్వండి ప్రజా సేవ చేయడానికి సిద్ధం

- వనపర్తి డిసిసి అధ్యక్షుడి పదవికి నేను అర్హుడిని
- పార్టీ కోసం ఇన్నేళ్లు నిబద్ధతతో పనిచేశా
- నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నాకు హక్కు ఉంది
- డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని అభిష్టానానికి అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న డి.కిరణ్ కుమార్

వనపర్తి, జూన్26 ప్రభాతవార్త: అవకాశం ఇవ్వండి ప్రజాసేవ చేయడానికి నేను సిద్ధమని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్య క్షులు డి.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ పట్టణ అధ్యక్షులు డి కిరణ్‌కుమార్ గురువారం తన నివాసంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీకి తాను విధేయుడిగా నిబద్ధతతో పని చేశానని పార్టీ అధికారంలో ఉన్న లేకపోయిన కష్టకాలంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. వనపర్తి డిసిసి అధ్యక్షుడు పదవికి తాను అర్హుడినని డిసిసి అధ్యక్షుడిగా తనకు పదవి ఇవ్వాలని పార్టీకి ప్రజలకు మరింత సేవ చేయడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నిఖార్సైన కార్యకర్తలకే పదవులు దక్కాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గవర్నమెంట్ ప్లీడర్‌గా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పదవి కోసం గవర్నమెంట్ లీడర్ పదవికి రాజీనామా చేస్తానని ఖారా ఖండిగా తేల్చి చెప్పారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, జిల్లా మంత్రిగా జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, పార్టీ ఇంచార్జ్‌లకు పెద్దల ను అందరిని అభ్యర్థిస్తున్నానని డిసిసి పదవి అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపి ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశం కల్పిం చాలని పత్రికా ముఖంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అభ్యర్థిస్తున్నాని ప్రకటించారు. నాకు ఊహ తెలిసిన ప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ కోసం నీతి నిజాయితీతో పని చేశానని అధిష్టానం నన్ను గుర్తించి డిసిసి పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఎందరో వచ్చారు పార్టీ నుండి వెళ్లిపోయారని నేను పార్టీని నమ్ముకొని పనిచేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు విధిగా పాటించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ అన్నారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్.పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భద్రతా, ఆరోగ్య పరిశుభ్రత కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు.నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనీఫాం విక్రయించవద్దని డీఈఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులుభద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలో భాగం చేయాలన్నారు.పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

వెల్దండ,జూన్ 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్‌లు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీశైలనికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు తిరుపతిరెడ్డి, క్యాసారపు వెంకటయ్య, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎండిరషీద్, భయ్య మల్లయ్య, రమేష్, పూరి శివ, ఇందిరమ్మ కమిటీమెంబర్ భరత్‌గౌడ్,కిష్టాలు,బాబా,శివ పాల్గొన్నారు.

రెండు రోజులపాటు మిషన్ భగీరథ నీళ్ళు నిలిపివేత

నారాయణపేట ప్రతినిధి, జూన్26 ప్రభాతవార్త: నేడు సాయంత్రం 8:00 గంటల నుండి 29 తేది ఉదయం 8 గం.ల వరకు, మొత్తం 36 గంటలపాటు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కార్యనిర్వాహక మిషన్ భగీరథ గ్రిడ్‌అభియంత శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్యంకొండ నుండి నారాయణపేటకు పోయే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్‌పై రెండు చోట్ల లీకేజీలు ఏర్పడిన విషయం, లీకేజీ చెందిన పైపులను తీసి, కొత్త పైపులు అమర్చాల్సిన అవసరం ఉన్నందున నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర, నారాయణపేట, మక్తల్,నర్వ, మరికల్, ఉట్కూర్, దామరగిద్ద, కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండలాలు మొత్తంగా 245 గ్రామాలకు ప్రభావిత పరిధిలోకి వస్తాయి. ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

కత్తెర కృష్ణయ్యను పరామర్శించిన అభిమన్యురెడ్డి

రాజాపూర్, జూన్ 26 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ తండ్రి కత్తెర చిన్న హనుమంతు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న యువనేత చించోడు అభిమన్యురెడ్డి, మాజీ ఎంపీపీ హనుమగళ్ల నర్సింహులు తదితరులు గురువారం వారి స్వగృహం దొండ్లపల్లి గ్రామంలో కత్తెర కృష్ణయ్య యాదవ్‌ను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పట్లోళ్ల శ్యామలాదేవి మృతి బాధాకరం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

నివాకులర్పిస్తున్న నాయకులు

రాజాపూర్, జూన్ 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల గోపాల్ రెడ్డి సతీమణి శ్యామలాదేవి మృతి బాధాకరమని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆమె దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్యామలాదేవి దశదినకర్మలో డిసిఎంఎస్ ప్రభాకర్ రెడ్డి, యువనేత అభిమన్యురెడ్డి

నివాకులర్పిస్తున్న యువనేత అభిమన్యురెడ్డి

రాజాపూర్, జూన్ 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల మాజీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి సతీమణి శ్యామలాదేవి దశదినకర్మ కార్యక్రమంలో గురువారం డీసీఎంహెచ్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాల్ రెడ్డి, కుమారుడు రాఘవేందర్ రెడ్డిలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో రాజపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

-ప్రైవేట్ బస్సు బోల్తా... యాత్రికులు క్షేమం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త: నల్లమల లోతట్టు ప్రాంతంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామం బస్టాండ్ సమీపంలో టూరిస్ట్ ప్రైవేటు బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గోడను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదానికి సంబంధించి ఈగల పెంట ఎస్సై బాలునాయక్ తెలిపిన వివరాల మేరకు... జనగామ జిల్లా నుండి టీఎస్08 యూఏ2329 నెంబర్ గల ప్రైవేటు ట్రావెల్స్ బస్సు యాత్రికులతో కలిసి శ్రీశైలం దైవ దర్శనం కోసం వెళ్తున్న క్రమంలో దోమల పెంట వద్ద బ్రేక్ ఫెయిల్ అయి బస్సు పక్కనే ఉన్న గోడకు ఢీ కొట్టి బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న చిన్న పిల్లలతో సహా 40మంది ఉన్నారని, కొంత మందికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్ప గాయాలయ్యాయని, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు వాహనం ద్వారా వైద్య సేవలం కోసం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో స్థానికులు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేటు టూరిస్ట్ బస్సు బోల్తా పడటంతో పెను ప్రమాదం తప్పింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో ఎస్ఐ బాలునాయక్ ట్రాఫిక్ సమస్యను క్లీయర్ చేసి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

బోల్తా పడిన టూరిస్ట్ బస్సు

తిరుమల రావు, ఐశ్వర్యలే ప్రధాన సూత్రధారులు

మొదటి పేజీ తరువాయి భాగం..

పని చేసే కన్పిన్ హోమ్ లోన్ లిమిటెడ్